క్లుప్తంగా

ఆడుదాం.. గెలుద్దాం

తుగ్గలి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం..ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ ఆదెమ్మ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సావిత్రితో కలిసి క్రీడా సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈనెల 15 నుంచి అతిపెద్ద క్రీడా సంబరానికి సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. మొదట సచివాలయాల పరిధిలో తర్వాత మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో 40 రోజులకు పైగా నిర్వహించే ఈ మెగా టోర్నీకి ఊరువాడ ముస్తాబవుతోందన్నారు. 15 ఏళ్లు పైబడిన యువత భాగస్వాములై క్రీడా పోటీల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈనెల 12 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం ఉందన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈఓపీఆర్డీ తిరుపాల్, వైస్ ఎంపీపీ నాగప్ప, రాంపల్లి సర్పంచ్ మనీంద్ర, ఎంఈఓ రామ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం

తుగ్గలి: తుగ్గలిని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ ప్రజాప్రతినిధులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అనుంరాజు ఆదెమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో కరువుపై కాసేపు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేస్తున్న సీపీఐ నాయకులు ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేశారు. సీపీఐ నాయకులు నబిరసూల్, సుల్తాన్, వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకుడు శ్రీరాములు సర్వసభ్య సమావేశంలోకి వచ్చి కరువు మండలం కోసం ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరారు. దీనిపై ఎంపీపీ, వైస్ ఎంపీపీలు మల్లికార్జునరెడ్డి, నాగప్ప, మండల కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌బాషా, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులంతా కలిసి ఏక గ్రీవ తీర్మానం చేశారు. తీర్మానం కాపీని తహసీల్దార్ రవికి అందజేశారు. అనంతరం నాగేష్, జగన్నాథరెడ్డి, రామచంద్రారెడ్డి, హనుమంతు తదితరులు వెళ్లి దీక్షలో కూర్చున్న వారికి నిమ్మ రసం ఇచ్చి విరమింపజేశారు. ఎంపీడీఓ సావిత్రి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

రూ.80 లక్షలతో నీటి సౌకర్యం

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలోని కాలనీలలో శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారానికి రూ.80 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టడమే గాకుండా ఇంటింటికీ కొళాయి సౌకర్యం కల్పించనున్నట్లు సర్పంచ్ కారుమంచి మల్లికార్జున, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్ తెలిపారు. మంగళవారం ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.21 లక్షలతో రెండు ట్యాంకుల నిర్మాణం, రూ.40 లక్షలతో కొళాయిలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ట్యాంకు నిర్మాణానికి సీపీఐ నాయకులు, మాజీ ఎంపీపీ రామాంజనేయులు స్థలాన్ని విరాళంగా ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేసి నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, మాజీ ఎంపీపీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'హంద్రీ-నీవా'లో యువతి మృతదేహం

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల పరిసరాల్లో ప్రవహిస్తున్న హంద్రీ-నీవా ప్రధాన కాలువలో మంగళవారం మధ్యాహ్నం ఓ యువతి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి, పరిశీలించారు. లభ్యమైన ఆధారాలను బట్టి మృతురాలు కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం గుమ్మనూరుకు చెందిన శ్యామల (22)గా గుర్తించారు. ఈ నెల 2న ఆమె అదృశ్యమైనట్లు చిప్పగిరి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందిందా? లేక ఆత్మహత్య చేసుకుందా? అనే కోణంలో వజ్రకరూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బీమా తక్షణ సాయం అందజేత

ఆలూరు: మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన చిగినేని జయ్యప్ప (58) సోమవారం రాత్రి మృతిచెందారు. ఆయన పేరిట వైఎస్సార్ బీమా నమోదై ఉండడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉరుకుందప్ప, డిజిటల్ అసిస్టెంట్ తిరుపాల్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్ర, పెద్దశేఖన్న, వీరేష్ చేతుల మీదుగా మృతుడి భార్య పార్వతికి తక్షణ సాయం కింద మంజూరైన రూ.10 వేలను అందజేశారు. మిగతా నగదు త్వరలో నామినీ బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.

తాగునీటి పైపులైన్ ఏర్పాటు

హాలహర్వి: రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డిప్ స్వచ్ఛంద సంస్థ, పంచాయతీ ఆధ్వర్యంలో మండలంలోని బిలేహాల్ గ్రామంలో తాగునీటి కోసం పైపులైన్ ఏర్పాటు పనులను మంగళవారం చేపట్టారు. రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డిప్ సంస్థలు 440 మీటర్ల మేరకు పైపులను పంపిణీ చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధి తులసిరాముడు, గ్రామ సర్పంచ్ ఉలిగప్ప తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తమ స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. పైపులైన్ ఏర్పాటు చేస్తుండడంపై పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాలతో పేదల అభ్యున్నతి





పెద్దహోతూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న గుమ్మనూరు నారాయణ స్వామి, ఎమ్మిగనూరులో ప్రగతి బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

గోనెగండ్ల: రాష్ట్రంలోని పేదలకు మేలు జరగాలన్నా.. బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా ఉన్నత స్థానాలకు వెళ్లాలన్నా.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి గోనెగండ్లలోని కిందిగేరిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చకుండా ప్రజలను వంచించారని దుయ్యబట్టారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మన్సూర్, బందెనవాజ్, భాస్కర్ రెడ్డి, దొరబాబు, అలువాల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు రూరల్: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుమ్మనూరు నారాయణ స్వామి పేర్కొన్నారు. మండలంలోని పెద్దహోతూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వీరేష్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ.. గ్రామంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఎంపీటీసీ దేవరాజు, నాయకులు ఈరన్న, సూరి, శ్రీనివాసులు, రమేష్, వీరేష్ తదితరులు ఉన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: పేద బడుగు బలహీన వర్గాలకు ప్రస్తుతం మంజూరవుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు బుట్టారంగయ్య, అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ షబ్బీర్‌అహమ్మద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎస్సీ కాలనీ 2వ వార్డు సచివాలయం పరిధిలో వైఎస్సార్‌సీపీ జెండా, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించి మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే మద్దతు ఇచ్చేలా కష్టపడి పని చేయాలన్నారు. వార్డు కౌన్సిలర్ సుధాకర్, పార్టీ నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నందవరం: మండలంలోని పూలచింత గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ దశరథ రామయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శివారెడ్డిగౌడ్, జేసీఎస్ కన్వీనర్ చాంద్‌బాషా సంక్షేమ ప్రగతి బోర్డును ఆవిష్కరించారు. గ్రామ ప్రధాన కూడలిలో పార్టీ శ్రేణులతో కలిసి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. జగనన్న పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలో రూ.11.38 కోట్లు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు. ముగతి సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండ రూరల్: పత్తికొండ గ్రామ సచివాలయం-6 పరిధిలోని అంబేడ్కర్ కూడలిలో ఎంపీపీ నారాయణదాస్, మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. వారు మాట్లాడుతూ.. గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు వివరించారు. నాయకులు సోమశేఖర్, టీఎండీ హుసేన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి: మండల పరిధిలోని ముక్కెల్లలో ఈఓపీఆర్డీ తిరుపాల్ సంక్షేమ లబ్ధి బోర్డును ప్రదర్శించి నాలుగేళ్లలో గ్రామానికి చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి కార్తీక్, నాయకులు బండ్లపల్లి వెంకటేశ్వర్లు, రంగడు, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మణస్వామి, చిరంజీవి, మునెప్ప పాల్గొన్నారు.

కృష్ణగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, పేదల సంక్షేమం సాధ్యమని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి అన్నారు. మండల పరిధిలోని ఎరుకలచెరువు గ్రామ సచివాలయంలో పార్టీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు, ఎంపీటీసీ రామలక్ష్మితో కలిసి సంక్షేమం, అభివృద్ధి బోర్డును ఆవిష్కరించి అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఇంటింటికీ తిరుగుతూ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన పథకాలను వివరించారు. గ్రామ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు వివిధ పథకాల ద్వారా రూ.21 కోట్లు అందించినట్లు వివరించారు. పార్టీ నాయకులు ప్రహ్లాద, నాగరాజు, పరశురాముడు, సంజీవుడు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ: మండలంలోని పాలకుర్తి గ్రామంలో జెడ్పీటీసీ రామకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్రానికి వైఎస్ జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నాయకులు లుముంబా, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్‌కుమార్, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద: ఎల్లార్తి గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దర్గన్న, ఎస్కే గిరి, ఎంపీటీసీలు మల్లికార్జున, శివన్న, శేషి, ఈరన్న తదితరులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలతో పేదల ఇంట వెలుగులు నిండాయన్నారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీడీఓ సుహాసినమ్మ, పంచాయతీ సెక్రటరీ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి



పూలచింతలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న శివారెడ్డిగౌడ్



పత్తికొండలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ నారాయణదాస్



ముక్కెల్లలో సంక్షేమ ప్రగతి బోర్డు ఆవిష్కరణ



ఎరుకలచెరువులో సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న నాయకులు



పాలకుర్తిలో సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ



ఎల్లార్తిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు



లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎర్రకోట జగన్

గోనెగండ్ల: నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంళగవారం గోనెగండ్ల 4, 10వ వార్డులలో అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజారంజక పాలన సాగిస్తున్న సీఎం జగనన్నను వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆదరించాలని కోరారు. మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, యూత్ అధ్యక్షుడు బందెనవాజ్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ దొరబాబు, ఎంపీటీసీ రఫీక్, గోవింద్, పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

బంకుల తొలగింపుపై హైకోర్టుకు వైడబ్ల్యూసీఎస్

ఎమ్మిగనూరుటౌన్: వైడబ్ల్యూసీఎస్ మైదానంలో సొసైటీ వారు వేసిన బంకులను తొలగించాలన్న ఉత్తర్వులపై హైకోర్టును ఆశ్రయించినట్లు వైడబ్ల్యూసీఎస్ కార్యదర్శి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పట్టణానికి చెందిన టీడీపీ వారు బంకులను తొలగించాలంటూ హైకోర్టును ఆశ్రయించగా వాటిని తొలగించాలని సింగిల్ బెంచ్ ఆదేశించిందన్నారు. సొసైటీ తరపున ఈ ఉత్తర్వులను రీకాల్ చేయాలని అప్పీల్ చేయగా ఆ మేరకు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం వైడబ్ల్యూసీఎస్ మైదానంపై సొసైటీకి ఉన్న ఆస్తి హక్కు పత్రాలతో హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసినట్లు తెలిపారు. దీనిపై చేనేతలు, క్రీడాకారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వైడబ్ల్యూసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.


మొక్కుబడిగా సామాజిక తనిఖీ



పత్తికొండలో రికార్డులు పరిశీలిస్తున్న సామాజిక తనిఖీ బృందం

పత్తికొండ రూరల్: ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ మొక్కుబడిగా సాగింది. ఉపాధి హామీ ఏపీఓ వెంకటేశ్వర్లు అధ్యక్షతన పత్తికొండ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం జరిగిన సమావేశానికి అంబుడ్స్‌మన్ చంద్రశేఖర్, పీడీ అమరనాథ్ రెడ్డి, వాటర్‌షెడ్ ఏపీడీ మాధవీలత, ఉపాధి ఏపీడీ పద్మావతి, ఎంపీడీఓ కవిత హాజరయ్యారు. 1 ఏప్రిల్ 2022 నుంచి 31 మార్చి 2023 వరకు ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, సర్వశిక్షాఅభియాన్ కింద రూ.12.13 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఆయా పనుల రికార్డులను పరిశీలించి రూ.37 వేలు రికవరీ, రూ.36 వేలు పెనాల్టీ కింద చూపించి తనిఖీ బృందం చేతులు దులుపుకున్నారు. తూతూమంత్రంగా జరిగిన సామాజిక తనిఖీపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీపీ నారాయణదాస్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి



మద్దికెరలో సూచనలు చేస్తున్న ఎంపీడీఓ నరసింహమూర్తి

ఎమ్మిగనూరురూరల్: గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ విధులు, బాధ్యతలను తెలుసుకొని బాధ్యతగా పనిచేయాలని ఈఓ ఆర్డీ విజయలక్ష్మి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీలకు ఏఏ నిధులు, ఎంత మేర వస్తున్నాయనే వివరాలను గుర్తుంచుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో చర్చించి గ్రామాభివృద్ధికి నిధులు ఖర్చు చేయాలన్నారు. విధి నిర్వహణలో ఏమైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సూపరింటెండెంట్ అనసూయ, పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో అధికారులు భాగస్వాములు కావాలని ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీఓ, ఈఓఆర్డీ నాగేష్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి కోసం గ్రామాల్లో ఏయే పనులు చేయాలి ఇందుకు నిధులను ఎక్కడి నుంచి తీసుకురావాలి అనే విషయాలను వివరించారు.

నందవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, నిధుల ఏర్పాటుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ దశరథ రామయ్య పాల్గొనిపంచాయతీ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: ప్రభుత్వం అందించే నిధులతో సచివాలయ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఎంపీడీఓ నరసింహమూర్తి, ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులు, సర్పంచులకు అభివృద్ధి కార్యక్రమాలపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణగిరి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌లకు గ్రామ పంచాయతీల అభివృద్ధి వనరులపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ రామస్వామి పాల్గొని పలు సూచనలు చేశారు. ఈఓఆర్డీ మురళీ మోహన్, ట్రైనర్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

చిప్పగిరి: గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ సీవీ కొండయ్య ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్డీ బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు విరాళం

మద్దికెర: మండల కేంద్రంలోని కేవీఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు 2003 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు 15 కుర్చీలను మంగళవారం విరాళంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజరయ్యబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా వికసిత్ భారత్

ఎమ్మిగనూరురూరల్: గ్రామాలాభివృద్ధే వికసిత్ భారత్ ముఖ్య ఉద్దేశమని ఎంపీడీఓ బంగారమ్మ, ఎంఈఓ-2 మదుసుధన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం సోగనూరు గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అమలు చేస్తున్న 17 సంక్షేమ పథకాలను వివవరించారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారుంటే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సర్పంచ్ లక్ష్మీకాంత రెడ్డి, మాజీ సర్పంచ్ భీమిరెడ్డి, ఏపీఓ విజయమోహన్ పాల్గొన్నారు.

వెల్లివిరిసిన మత సామరస్యం

తుగ్గలి: మండల పరిధిలోని పెండేకల్లు రైల్వే జంక్షన్‌కు చెందిన ముస్లిం సోదరులు చాంద్‌బాషా, అబ్దుల్ మత సామరస్యాన్ని చాటుతూ 30 మంది అయ్యప్పమాలధారులకు మంగళవారం సంప్రదాయ వంటకాలతో భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేసి మన్ననలు పొందారు. అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉండాలనే ఆకాంక్షతో ఏటా అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

విద్యుత్ మోటార్ చోరీ

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని హోసూరు జెడ్పీ హైస్కూల్‌లో విద్యుత్ మోటార్ చోరీకి గురైంది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించి మోటార్‌ను దొంగిలించినట్లు మంగళవారం ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు గుర్తించి ఉపాధ్యాయులకు సమాచారం అందజేశారు. ఘటనపై హెచ్‌ఎం మోహన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అమ్మవారికి ఆభరణాల విరాళం

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి గ్రామదేవత రేణుకా ఎల్లమ్మకు పట్టణానికి చెందిన వడ్ల సుబ్బరాయుడు మంగళవారం బంగారు, వెండి ఆభరణాలను విరాళంగా అందించారు. రూ.1.60 లక్షల విలువచేసే బంగారు జుంకీలు, వెండి వస్తువులను అర్చకులు ఓమేంద్ర, ఎల్లయ్య సమక్షంలో అమ్మవారికి అలంకరించి, కుటుంబ సభ్యులు రాము, శ్రీహరితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మలేరియా నివారణకు చర్యలు

ఆలూరు రూరల్: మలేరియా వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదోని డివిజన్ మలేరియా నివారణ అధికారి మంజునాథ్ సూచించారు. మంగళవారం మొలగవల్లి పీహెచ్‌సీలో ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. వారం రోజుల పాటు జ్వరం తగ్గకపోతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా రక్త పరీక్ష చేయించాలని చెప్పారు. మొలగవల్లి పీహెచ్‌సీ డాక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

స్థలం వివాదంలో వ్యక్తిపై దాడి

ఆలూరు రూరల్: స్థలం వివాదంలో శ్రీనివాస్ అనే యువకుడిపై దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం హత్తిబెళగల్ గ్రామంలో జరిగింది. శ్రీనివాస్ గ్రామంలో వలంటీర్‌గా పనిచేస్తున్నాడు. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామంలోని జెడ్పీ పాఠశాలకు గతంలో సర్వే నంబర్ 932 సీలో 1.50 ఎకరాల స్థలాన్ని గ్రామ పెద్దలు విరాళంగా ఇచ్చారు. అయితే కొందరు వ్యక్తులు ఆ స్థలం తమ కు సొంతమని, పట్టా ఉందని ఆక్రమించుకున్నారు. దీనిపై వలంటీర్ శ్రీనివాస్ బంధువు గాదిలింగ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మంగళవారం గ్రామానికి వెళ్లి వలంటీర్‌ను విచారణ చేశారు. స్థలం ఆక్రమించినట్లు ఫిర్యాదు చేస్తావా అంటూ శ్రీనివాస్‌పై గ్రామానికి చెందిన రాజశేఖర్, హరి, చంద్ర, రామకృష్ణ దాడి చేశారు. గాయపడిన శ్రీనివాస్‌ను కుటుంబసభ్యులు ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి రెఫర్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తిరుపాల్‌నాయక్ తెలిపారు.

'చంద్రబాబు, పవన్‌కు డిపాజిట్లు దక్కవు'

ఆలూరు: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగి, ఇండిపెండెంట్ అభ్యర్థి బర్రెలక్క (శిరీష)కు కొల్లాపూర్‌లో వచ్చినన్ని ఓట్లను కూడా రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ సాధించలేరని వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణస్వామి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ స్పష్టం చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలించుకోవడానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బరితెగించి పనిచేశారన్నారు. గాంధీభవన్‌కు టీడీపీ జెండాలతో తరలివెళ్లి కాంగ్రెస్ నాయకులకు సలాం కొట్టి దిగజారిపోయారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే ఏపీలో టీడీపీ నాయకులు చంకలు గుద్దుకోవడంలో ఆంతర్యమేమిటని గుమ్మనూరు నారాయణ ప్రశ్నించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మరోసారి గెలిపించుకునేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. యార్డు వైస్ చైర్మన్ మొలగవెల్లి చిన్న ఈరన్న, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.



ఆలూరులో మాట్లాడుతున్న నారాయణస్వామి, గుమ్మనూరు నారాయణ

కార్తీక వనభోజనాలతో సమైక్యత

ఆలూరు: కార్తీక వనభోజనాల వల్ల స్నేహభావం, సమైక్యత పెరుగుతుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు నారాయణస్వామి, ఆలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం కార్తీక వన భోజనం కార్యక్రమాన్ని యార్డు కార్యదర్శి శాంతకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలూరు, చిప్పగిరి మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. యార్డు ముందున్న ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబసభ్యులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

కర్ణాటకకు వెళ్లి పింఛన్ పంపిణీ

కృష్ణగిరి: మండల పరిధిలోని పోతుగల్‌కు చెందిన బోయ అంజనమ్మకు ఆ గ్రామ వలంటీర్ జె.భంభం బాష మంగళవారం కర్ణాటకకు వెళ్లి పింఛన్ అందజేశాడు. అంజనమ్మ 20 రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా షాపూరు మండలం గోమారి గ్రామానికి పత్తి తోటలలో పనికి వెళ్లింది. గ్రామ వలంటీర్ బాషా ఆమె ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని 245 కి.మీలు ప్రయాణించి వెళ్లి ఆమెకు పింఛన్ సొమ్ము రూ.2,750 అందించాడు. ఉన్న చోటికే వచ్చి పింఛన్ అందించడంపై లబ్ధిదారాలు హర్షం వ్యక్తం చేస్తూ వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పత్తికొండ రూరల్: మండల పరిధిలోని ఆర్.మండగిరి గ్రామానికి చెందిన ఆరెకంటి గిడ్డన్న రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో లేవలేని స్థితిలో కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ వలంటీర్ సుంకమ్మ మంగళవారం కర్నూలుకు వెళ్లి పింఛన్ అందించి ప్రశంసలు పొందారు.



కర్ణాటకలో ఉన్న మహిళకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ జె.భంభం బాషా



కర్నూలులో చికిత్స పొందుతున్న గిడ్డన్నకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ సుంకమ్మ

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

పత్తికొండ రూరల్: గర్భస్థ శిశువు ఆడ, మగ తెలుసుకునేందుకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ నీలపు రామలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం పత్తికొండలోని ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, మెంబర్లు డాక్టర్ అరుణ్, కల్పన, జిల్లా మాస్ మీడియా అధికారిణి ప్రమీల, మైత్రి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు రామ్మోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్‌బాషా పాల్గొన్నారు. సమావేశంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టడంపై చర్చించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నవారికి, ప్రోత్సహించిన వారికి సైతం కఠిన శిక్ష తప్పదన్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీలు, ఆశాలు, అన్ని సంఘాలు అవగాహన కల్పించాలన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీఓ నీలపు రామలక్ష్మి